# ఉద్యమ కెరటం

నిజం.. రక్షతి రక్షితః

తెలుగు దినపత్రిక

UDYAMA KERATAM TELUGU DAILY

23.12.2024 సోమవారం Monday | సంపుటి (Volume): 1 సంచిక (Issue) : 236 | పేజీలు : 7 Pages : 7 | వెల: 5 RNI: TELTEL12329 | Published from : Asifabad, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy



www.udyamakeratam.com

ఉద్యమ కెరటం

రిపోర్టర్లు కావలెను

ఉద్యమ కెరటం దిన పత్రిక లో పని చేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల రిపోర్టర్లు కావలెను.

మీ ప్రాంతాలకు సంబంధించిన రాజకీయాలు, సామాజిక, ఇతర అంశాల పై లోతైన విశ్లేషణలు, రాయగల సామర్థ్యం కలిగి ఉండాలి.

ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబర్, ఈ-మెయిల్‌కు తమ బయోడేటాను పంపగలరు.

సెల్: 9030717172

E-mail: udyamakeratamtelugudaily@gmail.com


## సీఎంపై ఎదురుదాడి సరికాదు

- మంత్రి కోమటిరెడ్డి హాట్ కామెంట్స్



**హైదరాబాద్, డిసెంబర్22:** అల్లు అర్జున్ వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం అల్లు అర్జున్‌ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలపై ఆవారం మంత్రి స్పంంచారు. సీఎం వ్యాఖ్యలపై ఎదురుదాడి చేయడం సరికాదని, తన ఇమేజ్ దెబ్బతీశారని అల్లు అర్జున్ మాట్లాడారని గుర్తు చేశారు. పరామర్శకు లీగల్ టీమ్ ఒప్పుకోలేదనటం హాస్యాస్పదమని విమర్శించారు. అసెంబ్లీలో ప్రస్తావిస్తే ఇమేజ్ దెబ్బతిన్నదని నటుడు అంటున్నారని అన్నారు. ఆ కామెంట్స్ సీఎంను అగౌరవప రిచే విధంగా ఉన్నాయని, వాటిని వెనక్కి తీసుకోవాలని మంత్రి డిమాండ్ చేశారు.

మిగతా 2 లో

## ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం

- రైతుకు అండగా నిలవడమే లక్ష్యం
- ధరణిని పాతరేసి, భూభారతిని తెచ్చాం
- ప్రతిపక్షాలవి అనవసరపు రాద్ధాంతం
- వేములవాడలో మంత్రి పొన్నం ప్రభాకర్

02





# అల్లు అర్జున్ ఇంటిపై దాడి

## పూలకుండీలు ధ్వంసం..

- భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో తోపులాట
- పోలీసులకు పరస్పరం ఫిర్యాదులు
- దాడిని ఖండించిన సీఎం రేవంత్

**హైదరాబాద్, డిసెంబర్ 22 :** సినీనటుడు అల్లు అర్జున్ ఇంటి వద్ద ఓయూ ఐకాస నేతలు ఆదివారం సాయంత్రం ఆందోళనకు దిగారు. టమాటాలు విసిరి.. పూలకుండీలు ధ్వంసం చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. జూబ్లీహిల్స్‌లోని నివాసం వద్దకు చేరుకున్న ఐకాస అధికార ప్రతినిధి బోనాల నాగేశ్ మాదిగ, ఛైర్మన్ రెడ్డిశ్రీను ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షుడు బైరు నాగరాజుగౌడ్, కన్వీనర్ పి.ప్రకాశ్, నాయకుడు సి.మోహన్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి బుద్దా ప్రేమ్‌కుమార్‌గౌడ్, పి.ప్రకాశ్ తదితరులు ప్లకార్డులు పట్టుకొని అల్లు అర్జున్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇంటి ప్రహరీ ఎక్కి లోపలికి టమాటాలు విసిరారు. గోడ దూకి వెళ్లి పూల కుండీలను పగులగొట్టారు.

మిగతా 2 లో



### దాడిని ఖండిస్తున్నా

- సీఎం రేవంత్‌రెడ్డి

అల్లు అర్జున్ ఇంటిపై దాడి ఘటనను ఖండిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు చేశారు. "శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిందిగా డీజీపీ, నగర పోలీసు కమిషనర్‌ను ఆదేశిస్తున్నాను. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదు. సంధ్య థియేటర్ ఘటనతో సంబంధం లేని పోలీసు సిబ్బంది స్పందించకుండా ఉన్నతాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి" అని సీఎం పేర్కొన్నారు.

## అల్లు అర్జున్‌కు అనుమతివ్వలేదు

- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనను వివరించిన సీపీ సీవీ ఆనంద్



02

## సినీ ఇండస్ట్రీపై సీఎం పగ

- అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సీఎం కామెంట్స్
- ఎంఐఎంతో కలిసి సినిమా లెవెల్‌లో కథ అల్లిక
- కుట్రలో భాగమేనన్న బండి సంజయ్

02



## విద్య, వైద్యం, సామాజిక భద్రతే ధ్యేయం

- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- రెంజల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం చేసిన మంత్రి

03





## అమెరికాలో కమలాపూర్ వాసి విద్యార్థి అనుమానాస్పద మృతి

- మృతదేహాన్ని తెప్పించేందుకు బండి కృషి
- కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రణవ్



## మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు సంతోషకరం

- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- మెదక్ చర్చి సందర్శన
- 25న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

**మెదక్, డిసెబర్ 22 :** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మెదక్ జిల్లాలో పర్యటించారు. మెదక్ చర్చి ప్రారంభమై 100 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నుంచి వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో మెదక్ చర్చిని గవర్నర్ సందర్శించారు.

మిగతా 3 లో




## సమాజానికి 'కాకా' సేవలు ఎనలేనివి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

03

## గల్లా పట్టి నిలదీయండి

- అన్నదాతలకు కేటీఆర్ బహిరంగ లేఖ

02





## దాడి వెనుక కాంగ్రెస్

- అల్లు అర్జున్ నివాసంపై దాడి చేసింది విద్యార్థి జేఏసీ నేతలు
- కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి ఇదే నిదర్శనమన్న కిషన్ రెడ్డి

02

## సంక్రాంతి నుంచి రేషన్ దరఖాస్తులు!

- ఆదాయ పరిమితి కొంత పెంపు?
- మార్గదర్శకాలు రూపొందిస్తున్న అధికారులు
- వచ్చే సమావేశంలో చర్చించనున్న క్యాబినెట్

03



అర్హులైన పేదలకు కొత్తగా రేషన్ కార్డులు అందించేందుకు సంక్రాంతి నుంచి దరఖాస్తుల స్వీకరణకు పౌరసరఫరాల శాఖ సిద్ధం అవుతోంది. ఇందుకోసం ఆదాయ పరిమితి, ఇతర అర్హతలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల్లో ఆదాయ పరిమితిని పరిశీలించారు.

# అల్లు అర్జున్‌కు అనుమతివ్వలేదు

- థియేటర్ దరఖాస్తును తిరస్కరించాం
- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనను వివరించిన సీపీ సీవీ ఆనంద్
- దాదాపు 10 వేల వీడియోలను విశ్లేషించామని వెల్లడి





హైదరాబాద్: సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై దర్యాప్తుక్రమంలో 10 వేల వీడియోలను విశ్లేషించి ఆధారాలు సేకరించామని నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ ఘటనలో రేవతి చనిపోయిన విషయం ముందుగా తనకు తెలియదని అల్లు అర్జున్ చెబుతున్నారని.. అసలు వాస్తవమేంటని ఆదివారం నగర నేరవార్షిక సమావేశంలో మీడియా అడిగిన ప్రశ్నకు సీపీ బదులిచ్చారు. 'కేసు దర్యాప్తు స్థితిలో ఉంది. విషయం న్యాయస్థానం పరిధిలో ఉండటంతోపాటు మరికొద్ది రోజుల్లో వాదనలు జరగబోతున్నందున ఎక్కువగా మాట్లాడలేం. ఈ ఘటనపై మా సోషల్ మీడియా టీం, స్థానిక పోలీసులు వారం రోజుల నుంచి దాదాపు 10 వేల వీడియోలను సేకరించారు. మీడియా ఛానెళ్లలో ప్రసారమైన దృశ్యాలు, సోషల్‌మీడియా ఖాతాల్లోని వీడియోలు, సీసీ కెమెరాల ఫుటేజీలు అన్ని క్రోడీకరించి పది నిమిషాల వీడియో తయారు చేశాం. ఆ వీడియో చూసి మీరే నిర్ణయించుకోండి..' అంటూ వీడియోను ప్రదర్శించారు. థియేటర్ మేనేజర్ నాగరాజు 2వ తేదీ సాయంత్రం 5.35-5.40 గంటలకు ఏసీపీ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. తర్వాత ఎస్‌హెచ్‌వోకూ దరఖాస్తు ఇచ్చారు. 3న ఎస్‌హెచ్‌వో థియేటర్‌ను సందర్శించి.. అల్లు అర్జున్ వస్తే జనం గుమిగూడే పరిస్థితి ఏర్పడుతుందని భావించారు. ప్రత్యేకషోకి రావొద్దని చిత్రబృందానికి తెలియజేయాలని థియేటర్ యాజమాన్యానికి లిఖితపూర్వక ఆదేశాలిచ్చారు. . 4వ తేదీ రాత్రి సుమారు 9.15 గంటలకు అల్లు అర్జున్ కుమార్తె, ఆయన మామ ఫార్చునర్ కారులో థియేటర్‌కు వచ్చారు. ఆ కారు కోసం గేటు తీయడంతో ఒక్కసారిగా జనం లోపలికి పరుగులు పెట్టారు. తొక్కిసలాట వంటి పరిస్థితి నెలకొంది. స్కార్పియో కారులో అల్లు అర్జున్ కుమారుడు థియేటర్‌లోకి వచ్చాడు. 9.25 గంటలకు రేవతి, తన కుమారుడు శ్రీతేజ్‌తో కలిసి థియేటర్ గేటు నుంచి లోపలికి వచ్చారు. అప్పటికే అక్కడ జనం కిక్కిరిసి గందరగోళం నెలకొనడంతో ఆమె భర్త, కుమార్తె వేరే వైపు వెళ్లాల్సి వచ్చింది. రేవతి వారి కోసం ఆందోళనతో ఫోన్ చేస్తూ కనిపించారు. 9.28- 9.34 గంటల సమయానికి ముషీరాబాద్ మెట్రోస్టేషన్, ఆర్టీసీ ఎక్స్‌రోడ్- సంధ్య థియేటర్ వరకు అర్జున్ కార్ సన్‌రూఫ్ నుంచి పైకి లేచి నిలబడి జనానికి అభివాదం చేస్తూ వచ్చారు. స్టీల్‌వంతెన, మెట్రోస్టేషన్, ఇతర థియేటర్ల నుంచి జనం ఆయన వైపు పరుగులు తీశారు. 9.35 గంటల సమయంలో అర్జున్ దాదాపు 40-50 మంది వ్యక్తిగత భద్రతా సిబ్బందితో థియేటర్ మెయిన్‌గేటులోకి ప్రవేశించారు. 9.35- 9.40 గంటల మధ్య థియేటర్ లోయర్ బాల్కనీకి దారితీసే గ్రిల్ గేటు మార్గంపై జనప్రవాహం పెరిగింది. ఈ క్రమంలో గ్రిల్‌గేటు విరిగి తొక్కిసలాటకు దారితీసింది. 9.40 గంటల సమయంలో అర్జున్ కారు దిగి బయటికి వచ్చారు. ఆయన వ్యక్తిగత భద్రతా సిబ్బంది అప్పర్ బాల్కనీకి వెళ్లే మార్గాన్ని తమ అధీనంలోకి తీసుకుని అర్జున్‌ను పైకి తీసుకెళ్లారు. ఈ క్రమంలో అప్పర్ బాల్కనీ మార్గం కిక్కిరిసిపోయింది. అప్పర్ బాల్కనీలో ఉన్న అర్జున్ తన సీటు దగ్గర నిలుచుని ప్రేక్షకులకు అభివాదం చేశారు. అతడిని చూసేందుకు లోయర్ బాల్కనీలోని జనం ఉత్సాహం ప్రదర్శించారు. ఈ క్రమంలో లోయర్ బాల్కనీ నుంచి అప్పర్ బాల్కనీపైకి ఎక్కేందుకు కొందరు ప్రయత్నించడంతో ఆ వైపు రద్దీ పెరిగింది. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి రేవతి, శ్రీతేజ్ స్పృహ కోల్పోయారు. 9.45-9.50 గంటల మధ్య లోయర్‌బాల్కనీలో అపస్మారక స్థితిలో ఉన్న రేవతి, శ్రీతేజ్‌లను గుర్తించి పోలీసులు, ప్రేక్షకులు గ్రిల్‌గేటు నుంచి బయటికి క్యాంటీన్ వైపు ఎత్తుకొచ్చారు. బయట పోలీసులు వారిద్దరికీ కొంతసేపు సీపీఆర్ చేసి ఆసుపత్రికి తరలించారు. 10.45 గంటలకు ఏసీపీ ఆసుపత్రి నుంచి మళ్లీ థియేటర్ వద్దకు వచ్చారు. రేవతి చనిపోయిన విషయం, శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉండడం, బయట రద్దీ గురించి అర్జున్‌కు చెప్పేందుకు ప్రయత్నించారు. కానీ ఆయన మేనేజర్ సంతోష్ అడ్డుపడి.. ఆ విషయాన్ని తానే అర్జున్‌కు తెలియజేస్తానని చెప్పారు. చాలాసేపటి వరకు అర్జున్‌ను బయటికి తీసుకొచ్చేందుకు మేనేజర్ ప్రయత్నించలేదు. సుమారు 11.45 గంటల సమయంలో ఏసీపీ నేరుగా అర్జున్ వద్దకు వెళ్లి పరిస్థితిని వివరించారు. థియేటర్ నుంచి వెళ్లిపోవాల్సిందిగా సూచించారు. కానీ అర్జున్ తాను సినిమా పూర్తయిన తర్వాతే వెళ్తానని బదులిచ్చారు. సుమారు అదే సమయంలో అర్జున్‌ను బయటికి తీసుకొని వెళ్లాలని అతడి మేనేజర్‌కు సెంట్రల్‌జోన్ డీసీపీ చెప్పారు. మేనేజర్ పది నిమిషాల సమయం అడిగారు. ఈ లోగా పోలీసులు థియేటర్ బయట మార్గాన్ని క్లియర్ చేశారు. తర్వాత అర్ధరాత్రి 12.05 గంటల సమయంలో అర్జున్‌ను డీసీపీ బయటికి తీసుకొచ్చారు. మెయిన్‌గేటు బయటికెళ్లాక అర్జున్ మరోసారి కార్ రూఫ్‌టాప్ నుంచి బయటికి వచ్చి అభిమానులకు అభివాదం చేస్తూ వెళ్లిపోయారు.

### రేవతి మరణించిన విషయం అల్లు అర్జున్‌కు చెప్పా: ఏసీపీ రమేశ్‌కుమార్

'అల్లు అర్జున్ వద్దకు వెళ్లాలని అతడి మేనేజర్ సంతోష్‌కు చెప్పా. రేవతి మృతి, శ్రీతేజ్ పరిస్థితి గురించి వివరించా. కానీ ఆ విషయాన్ని తానే అర్జున్‌కు చెబుతానని సంతోష్ చెప్పారు. కానీ చాలాసేపటివరకు స్పందన లేకపోవడంతో డీసీపీ ఆదేశంతో నేనే నేరుగా అర్జున్ వద్దకెళ్లా. మహిళ చనిపోయారని.. బాలుడు ఆసుపత్రిలో అపస్మారక స్థితిలో ఉన్నాడని అర్జున్‌కు వివరించా. అయితే సినిమా చూశాకే వెళ్తానని బదులిచ్చారు. ఇదే విషయం డీసీపీకి చెప్పాను. తర్వాత డీసీపీ, నేను కలిసి అర్జున్ వద్దకెళ్లి ఆయనను బయటికి తీసుకొచ్చాం' అని ఏసీపీ తెలిపారు.

# అల్లు అర్జున్ ఇంటిపై దాడి..

(మొదటిపేజీ తరువాయి)

అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది వారిని నిలువరించేందుకు ప్రయత్నించగా స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో మృతిచెందిన రేవతి కుటుంబాన్ని అల్లు అర్జున్ పరామర్శించి రూ.కోటి పరిహారం ఇవ్వాలని, బాలుడు శ్రీతేజ్‌ను మెరుగైన వైద్యం కోసం అమెరికాకు తరలించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న జూబ్లీ హిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వ రరెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకొని ఆందోళన కారుల్ని అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. అల్లు అర్జున్ మేనేజర్ కాంతారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన ఆరుగురిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు నాయకులు సైతం.. తాము శాంతియుతంగా నిరసన తెలియజేయ డానికి వెళ్తే అల్లు అర్జున్ సిబ్బంది దురుసుగా ప్రవర్తించి దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అల్లు అర్జున్ నివాసం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అల్లు అర్జున్ ఇంటిపై జరిగిన దాడి సంఘటనపై ఆయన తండ్రి అల్లు అరవింద్ స్పందించారు. మీడియాతో మాట్లాడుతూ.. 'మా ఇంటి వద్ద జరిగిన సంఘటనను అందరూ చూశారు. ప్రస్తుతం సంయమనం పాటించాల్సిన సమయం. పోలీసులు వచ్చి ఆందోళన చేసిన వారిని తీసుకెళ్లారు. ఇలాంటి ఘటనలను ఎవరూ ప్రోత్సహించకూడదు. మేమంతా చట్టాన్ని గౌరవిస్తాం' అని పేర్కొన్నారు.

# సినీ ఇండస్ట్రీపై సీఎం పగ

- అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సీఎం కామెంట్స్
- ఎంఐఎంతో కలిసి సినిమా లెవల్‌లో కథ అల్లిక
- కుట్రలో భాగమేనన్న బండి సంజయ్

**హైదరాబాద్, డిసెంబర్22:** సంధ్య యేటర్ ఘటన తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోం. ఈ నెల 4న పుష్ప 2 బెనిఫిట్ షో సందర్భంగా ; యేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ప్రస్తుతం చావు బతుకుల మధ్య ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నాడు. అసెంబ్లీ వేకగా సీఎం రేవంత్ శనివారం సంచలన కామెంట్స్ చేశారు. జరిగిన ఘటనపై ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ఓవైసీ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ఈ వివాదంపై తాజాగా కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక కామెంట్స్ చేశారు. అల్లు అర్జున్‌కు ఆయన బాసటగా నిచారు. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలున్నాయని మండిపడ్డారు. తెలుగు సినిమా ఇండస్ట్రీపై పగ బట్టినట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఫైరయ్యారు. సంధ్య థియేటర్ ఘటనలో మహిళ మరణాన్ని ప్రతి ఒక్కరూ ఖండించారన్నారు. శ్రీతేజ్ కోలుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకోవడంతో పాటు అందరూ ఆ కుటుంబానికి బాసటగా నిలిచినట్లు వెల్లడించారు. సమస్య ముగిసిన తరువాత అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడితో ప్రశ్న అడిగించుకుని సినిమా లెవల్‌లో కథ అ్ల మళ్లీ సమస్యను సృష్టించటం సిగ్గు చేటన్నారు. ఎంఐఎంతో కసి పక్కా ప్రణాళిక ప్రకారం పవిత్రమైన అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం సినిమా ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర చేస్తోందని ఫైరయ్యారు. ఎంఐఎం ఐరన్ లెగ్ పార్టీ అని బండి సంజయ్ విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ పంచన చేరి ఆ పార్టీని నిండా ముంచిందన్నారు. ఆ పార్టీని నమ్ముకుంటే కాంగ్రెస్ పార్టీకి అదే గతి పడుతుందని హెచ్చరించారు. గురుకులాల్లో విషాహారం తిని విద్యార్థులు చస్తుంటే ఏనాడైనా పరామర్శించారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హాస్టళ్లలో పురుగుల అన్నం తిని, పాముకాటుకు గురై నిత్యం చనిపోతుంటే మీరెన్నడైనా బాధ్యత వహించారా? అని నిలదీశారు. మీకో న్యాయం.... ఇతరులకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలను వీడాలని హితవు పకారు. లేనిపక్షంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు.

### శ్రీతేజ్‌కు బండి పరామర్శ

'సంధ్య' థియేటర్ తొక్కిసలాటలో తీవ్ర గాయాలపాలై కిమ్స్ లో చికిత్స పొందుతున్న చిన్నారి శ్రీ తేజ్ ను ఆదివారం రాత్రి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. శ్రీ తేజ్ తండ్రి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, స్థానిక బీజేపీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. శ్రీ తేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించినట్టు తెలిపారు. పరస్పర రాజకీయ విమర్శలను బం ద్ చేయాలని కోరారు. తనకు చిన్న పిల్లలం టే చాలా ఇష్టమని, ప్రతి ఒక్కరూ శ్రీతేజ్ సం పూర్ణంగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించాలని బండి సంజయ్‌కోరారు.

# సీఎంపై ఎదురుదాడి సరికాదు



(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వానికి, సినిమా ఇండస్ట్రీకి మధ్య గ్యాప్ లేదు. సంధ్య; యేటర్ వద్ద ఘటనను రాజకీయం చేయవద్దు. చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. " ఇప్పటి నుంచి తెలంగాణలో నో బెన్ఫిట్ షోస్ .. ఆ స్టార్ అని లేదు .. ఈ స్టార్ అని లేదు .. హీరోలందరూ రూల్స్ ప్రకారం నడుచుకోవాల్సిందే. పోలీసుల నుంచి పర్మిషన్లు లేకపోతే సినిమా వాళ్ళు బయటకి రావడానికి వీల్లేదు. అలాగే, బయట ఈవెంట్స్, షోలకి వచ్చినప్పుడు ఓపెన్ టాప్ కార్లలో తిరగొద్దు. ఇంకోసారి ఇలాంటివి రిపీట్ కానివ్వకుండా చూసుకోండి. సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహిస్తాం. అందరు హీరోలు, నిర్మాతలు సహకరించాలని " అన్నారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తే ఇమేజ్ దెబ్బతిన్నదని అంటున్నారు. ఇ పద్ధతి కాదు. అల్లు అర్జున్ పర్మిషన్ లేకుండా థియేటర్‌కు వెళ్లాడు. మా వద్ద అన్ని ఆధారాలున్నాయి. బన్నీ కామెంట్స్ సీఎంను అగౌరవపరిచే విధంగా ఉన్నాయి. వాటిని వెనక్కి తీసుకోవాలి.' అని మంత్రి కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో ఉన్న శ్రీతేజ్‌ను చిరంజీవి ఎందుకు పరామర్శించట్లేదని ఆయన ప్రశ్నించారు. సినిమా ఇండస్ట్రీ వాళ్లు మొత్తం ఇలాగే మానవత్వం లేకుండా ఉంటారా.? అంటూ నిలదీశారు. తెలంగాణలో ఇక బెనిఫిట్ షోలు ఉండవంటూ స్పష్టం చేశారు. అటు, శనివారం తెలంగాణ అసెంబ్లీ ముగిసిన వెంటనే మంత్రి కోమటిరెడ్డి సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించారు. బాలుని ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం రేవతి కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అటు, రేవతి కుటుంబానికి రూ.25 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు.

# ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం

- రైతుకు అండగా నిలవడమే లక్ష్యం
- ధరణిని పాతరేసి, భూభారతిని తెచ్చాం
- ప్రతిపక్షాలవి అనవసరపు రాద్ధాంతం
- వేములవాడలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబర్22 :** ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నాలను ప్రతిపక్షాలు చేస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్‌మండిపడ్డారు. ఆవారం వేములవాడ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాధ్యతగల ప్రతిపక్షంగా వ్యవహరించాల్సింది పోయి ప్రభుత్వంపై బట్ట కాల్చి మీద వేస్తున్నదన్నారు. 'మొన్నటి వరకు ధరణి పేరుతో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాం.. ఇప్పుడు ధరణి ప్లేస్ లో భూమాతను తీసుకొస్తున్నాం.. ధరణి బంగాళాఖాతంలో వేస్తామని చెప్పాం.. ధరణి బంగాళాఖాతంలో పడిం.. భూమాత మొదలైం.. భవిష్యత్తులకు రైతులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా హైదరాబాద్‌కు, జిల్లా కలెక్టర్ లకు మాత్రమే పరిమితం క్షేత్రస్థాయిలో కూడా సమస్యలను పరిష్కారం చేసుకోవడానికి నిన్న శాసనసభలో భూమాత బిల్లు ఆమోదం పొంం' అని అన్నారు. వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంకి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆ శ్రీనివాస్ ఇతర ముఖ్య నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ రెండు రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ లతో జిల్లా వ్యవసాయ అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు.

# గల్లా పట్టి నిలదీయండి

## అన్నదాతలకు కేటీఆర్ బహిరంగ లేఖ



**హైదరాబాద్, డిసెంబర్ 22 :** అన్నదాతలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. వంచనను గ్రహించి ఆంక్షలు వద్దని ఆందోళన చేయాల్సిన వేళ ఇది అని తెలిపారు. ఇప్పుడు మేల్కొకపోతే భరోసా ఉండదు.. గోస మాత్రమే మిగులుతుందని చెప్పారు. జాగ్రత్తగా ఉండాలని.. రైతు భరోసా ఎగవేతల మోసాన్ని ఎదురించాలని సూచించారు. ఆంక్షలు.. కోతలతో సగం మంకి ఎగనామం పెట్టే ఎత్తులను చిత్తుచేయాలని సూచించారు. ప్రతి ఎకరాకు.. ప్రతి రైతుకు పెట్టుబడి ఇవ్వాల్సిందేనని పట్టుబట్టాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఎత్తులను, నక్క జిత్తులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను గల్లా పట్టి నిలదీయాలన్నారు. 'కొట్లాట మనకు కొత్తగాదు.. బీఆర్ఎస్ అంటే.. 'భారత రైతు సమితి' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అన్నదాతాలారా.. రైతు భరోసా ఎగవేతల మోసాన్ని ఎరించాలని సూచించారు. ఆంక్షలు.. కోతలతో సగం మంకి ఎగనామం పెట్టే ఎత్తులను చిత్తుచేయాలన్నారు. ప్రతి ఎకరాకు.. ప్రతి రైతుకు పెట్టుబడి ఇవ్వాల్సిందేనని పట్టుబట్టాలని పిలుపునిచ్చారు. శాసనసభలో రైతు భరోసాపైనా ఏమీ చెప్పకుండా.. ఎటూ తేల్చకుండా సంబంధంలేని అంశాలపైకి చర్చను మళ్లించి అసలు సంగతిని సీఎం రేవంత్ రెడ్డి అతి తెలివితో పక్కదారి పట్టించాడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వరుస చూస్తే.. కోతలు కొర్రీలు పెట్టి రైతు భరోసాను సగానికి సగం ఎగవేసే ఎత్తుగడతో ఉన్నట్టు అర్థమైందన్నారు. అన్నదాతలారా తస్మాత్ జాగ్రత్త! వంచనను గ్రహించి ఆంక్షలు వద్దని ఆందోళన చేయాల్సిన వేళ ఇదన్నారు. ఇప్పుడు మేల్కొకపోతే భరోసా ఉండదు.. గోస మాత్రమే మిగులుతుందని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ మార్గదర్శకాలనే రైతు భరోసా కూడా వర్తింపజేస్తామని చెబుతున్నదని, అదే జరిగితే రాష్ట్రంలో సగం మం రైతులకు కూడా పెట్టుబడి పైసలు రావని హెచ్చరించారు. రైతు బంధు మీద కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారం అంతా.. రైతు భరోసాకు కోతలు పెట్టే దురుద్దేశంతో చేస్తున్నదేనని ఆరోపించారు. రూ. 22 వేల కోట్లు రియల్ ఎస్టేట్ ప్లాట్లకు.. క్రషర్లుకు ఇచ్చారని దుష్టబుద్ధితో దుర్మార్గమైన ప్రచారం చేస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానిస్తున్నదని ఆరోపించారు.

### అమెరికాలో కమలాపూర్‌వాసి విద్యార్థి
# అనుమానాస్పద మృతి

- మృతదేహాన్ని తెప్పించేందుకు బండి కృషి
- కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రణవ్

**కమలాపూర్:** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామానికి చెంన బండి వంశీ అమెరికాలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఓ యూనివర్సిటీలో ఎమ్మెస్ చేయడానికి ఏడాదిన్నర క్రితం అమెరికా వెళ్లిన వంశీ అక్కడే చదువుకుంటూ పార్ట్ టైం ఉద్యోగం చేస్తున్నాడు. కాంకోర్డియా సెయింట్పాల్వి విశ్వవిద్యాలయం మాగ్నోలియా ట్రైల్ ఈడెన్ ప్రేరీ, ఆప్ట్ 206, మిన్నెసోటాలో ఉంటున్నాడు. శనివారం రాత్రి అతను ఉంటున్న అపార్ట్ మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో కారు సీటులో మృతిచెం కనిపించాడు. అక్కడే ఉన్న తోటి విద్యార్థులు ఆదివారం సమాచారం ఇవ్వడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ విషయాన్ని కమలాపూర్ మండల బీజేపీ నాయకులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లారు. మృతదేహాన్ని త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేలా చొరవ తీసుకోవాలని, ఘటనపై దర్యాప్తు చేయించాలని కోరారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరమర్శించారు. ప్రభుత్వపరంగా తొందరగా మృతదేహం రప్పించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని భరోసా కల్పించారు.

# దాడి వెనుక కాంగ్రెస్

- అల్లు అర్జున్ నివాసంపై దాడి చేసింది విద్యార్థి జేపీసీ నేతలు
- కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి ఇదే నిదర్శనమన్న కిషన్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్22:** హైదరాబాదులో అల్లు అర్జున్ నివాసంపై విద్యార్థి సంఘాల నేతలు రాళ్ల దాడికి పాల్పడడం పట్ల కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి స్పంంచారు. అల్లు అర్జున్ నివాసంపై రాళ్ల దాడి ఘటన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో శాంతిభద్రతలు దిగ్భ్రాంతికర రీతిలో క్షీణించాయన్న వాస్తవాన్ని ఎత్తిచూపుతోందని పేర్కొన్నారు. పౌరుల భద్రతకు భరోసా ఇవ్వడంలోనూ, వారికి రక్షణ కల్పించడంలోనూ పాలకుల అసమర్థత ప్రతిఫలిస్తోందని విమర్శించారు. నటులను, చిత్రపరిశ్రమను టార్గెట్ చేయడం అనే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కనిపిస్తున్న ప్రమాదకర ధోరణి అని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ నివాసంపై దాడి వెనకున్నది కాంగ్రెస్ పార్టీయేనా? ఇది కాంగ్రెస్ ప్రోత్సాహంతో జరిగిన దాడేనా? అని సందేహం వెలిబుచ్చారు. ఈ మేరకు దాడి వీడియోను కూడా కిషన్ రెడ్డి పంచుకున్నారు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
సోమవారం
23 డిసెంబర్ 2024


## బాలికలకు గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలు

# బంగారు భవిష్యత్‌ను ఇవ్వాలి

- విద్యార్థులు మంచి సంస్కృతి సాంప్రదాయాలతో సమాజంలో ఎదగాలి
- కన్న కలలు సాకరమయ్యేందుకు విద్యార్థినిలు నిరంతరం శ్రమించాలి
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**కొల్చారం, డిసెంబర్ 22:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మెదక్ జిల్లాలో ఆదివారం పర్యటించి కుల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినిలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి చర్చా కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కళాశాల విద్యార్థినులు గౌరవ వందనం తో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని జ్యోతిప్రజ్వలన గావించించి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విభిన్న సంస్కృతి సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. తదనంతరం విద్యార్థినులు వేసిన పలు ప్రశ్నలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమాధానాలు ఇచ్చారు. క్రీడలలో బ్యాడ్మింటిన్ క్రీడ అంటే ఇష్టమని, భారత మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తనకు ఆదర్శమని, నిరంతరం చదవడం, రాయడం పైనే ఆసక్తి చూపుతానని, పుస్తకాలే తన నేస్తమన్నారు. అంతకంటే ఎక్కువగా పిల్లలతో గడపడం మరింత ఇష్టమన్నారు. చిన్నారులు చక్కని ప్రశ్నలు వేశారని, అవి తనను ఎంతో ఆనందింప జేశాయన్నారు. విద్యార్థులు దేశ భవిష్యత్తు కు పునాదిలాంటి వారని, సమస్యలను అధిగమిస్తూ లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యాలయాలు దేవాలయాలతో సమానమని, చిన్నతనం నుండే క్రమశిక్షణ తో మెసలుతూ మంచి నాగరికత పుణికి పుచ్చుకొని భవిష్యత్ కు మార్గ నిర్దేశనం చేసుకోవాలన్నారు. మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు మాట్లాడుతూ.. దేశప్రగతి విద్యార్థుల తరగతి గదులలోనే అని స్వామి వివేకానంద అన్నట్లు చెబుతూ విద్యనుఇష్టంతో అభ్యసించాలన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్న రెసిడెన్షియల్ పాఠశాలల లక్ష్యాలను ప్రశంసించారు. నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థినులు భిన్న సంస్కృతులను మేళవిస్తూ ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయన్నారు. పట్టుదల ,క్రమశిక్షణతో ఉన్నత స్థానానికి ఎదగాలని అనుకున్న విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలలు పునాది లాంటివని, తప్పనిసరిగా అనుకున్న లక్ష్యాలను సాధించ గలుగుతారన్నారు. అనంతరంగవర్నర్ జిష్ణు దేవ్ వర్మను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం రెసిడెన్షి యల్ స్కూల్ విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపుల్ సెక్రటరీ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, రెసిడెన్షియల్ పాఠశాలల సెక్రెటరీ అలుగు వర్షిణి, అదనపు కలెక్టర్ నగేష్,, రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ సత్య కుమారి, వివిధ శాఖల అధికారులుపాల్గొన్నారు.





## విద్య, వైద్యం, సామాజిక భద్రతే ధ్యేయం

**- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**- రెంజల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం చేసిన మంత్రి**

**నిజామాబాద్, డిసెంబర్22:** నిజామాబాదు జిల్లా రెంజల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆవారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు హెలికాప్టర్ ద్వారా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లను ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు పుష్పగుచ్చాలు అంంచి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన విద్య వైద్యం అందుబాటులోకి తెస్తూ సామాజిక భద్రత కృంచడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండల కేంద్రంలో రూ. కోటి 56 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ...., ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య, వైద్యం, సామాజిక భద్రతను ప్రజలకు కృంచాలనే ప్రధాన లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గ నిర్దేశంలో ముందుకెళ్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే ఆయా ప్రాంతాల అవసరాలను బట్టి ఆరోగ్య ఉప కేంద్రాలు, పీహెచ్సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులను ఏర్పాటు చేస్తూ, పీ. హెచ్.సీలను సీ హెచ్ సీలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇంకనూ 300 పైచిలుకు హెల్త్ సబ్ సెంటర్లు, 170 వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గుర్తించామన్నారు. గ్రామీణ మారుమూల ప్రాంతాలతో పాటు ఆదివాసి ప్రాంతాలలో వీటి ఏర్పాటుకు తొ ప్రాధాన్యత ఇస్తామని మంత్రి తెలిపారు. అత్యవసర సమయాలలో అన్ని ప్రాంతాల ప్రజలకు ప్రాథమిక చికిత్స అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో తమ ప్రభుత్వం ఇటీవలే 213 నూతన అంబులెన్స్ లను ప్రజలకు అంకితం చేసిందని గుర్తు చేశారు. ఇంకనూ మరో 85 వరకు అంబులెన్స్ లను అందుబాటులోకి తెస్తామని వివరించారు. 102 అమ్మఒడి వాహనాలు కూడా ఆయా ప్రాంతాలకు సమకూరుస్తామని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రుల ప్రాణాలను కాపాడేందుకు వీలుగా జాతీయ రహదారులపై ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని, వాటికి అంబులెన్స్ లను అనుసంధానం చేస్తామని తెలిపారు. నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలకు క్యాన్సర్ చికిత్స కేంద్రాలతో పాటు వాస్క్యులర్ యాక్సెస్ సెంటర్ లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తించామన్నారు. వైద్య సేవల కోసం పేద ప్రజలు అప్పుల పాలు కాకుండా, అభద్రతాభావానికి గురికాకుండా వారికి అన్ని విధాలుగా ఆరోగ్య భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందని అన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందేలా ప్రతి చోట సరిపడా వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా 90% వరకు ఖాళీలను భర్తీ చేస్తున్నామని వివరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచుతూ, అనేక రకాల చికిత్సలను కొత్తగా ఆరోగ్యశ్రీ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. అదనపు లేబరేటరీలను ఏర్పాటు చేస్తూ, డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఫుడ్ ఇన్స్పెక్టర్లను నూతనంగా నియమిస్తున్నామని వివరించారు. అవసరం అయిన చోట ఐవీఎఫ్ సెంటర్లను కూడా నెలకొల్పుతున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రజా సంక్షేమం, వారి ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ముందుకెళ్తున్న తమ ప్రభుత్వానికి ప్రజలు అండదండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్

## మెదక్‌చర్చి శతాబ్ది ఉత్సవాలు సంతోషకరం

(మొదటిపేజీ తరువాయి)

చర్చిని మ్నెత్తాన్ని కయ తిరిగిన జిష్ణుదేవ్ వర్మ అక్కడ జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం యేసుక్రీస్తు, చర్చిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆ తర్వాత అక్కడ్నుంచి కొల్చారం సాంఘిక సంక్షేమ బాకల గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. గవర్నర్‌కి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఘనస్వాగతం పలికారు. పాఠశాలకు చేరుకున్న జిష్ణుదేవ్ వర్మ అక్కడ విద్యార్థులను కలిసి ముచ్చటించారు. ఆహారం, వసతి సహా పలు అంశాలపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి గవర్నర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ.. "శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మెదక్ చర్చిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉం. చర్చి వందేళ్లు పూర్తి చేసుకోవడం చాలా గొప్ప విషయం. యేసుక్రీస్తు ప్రేమను ఈ చర్చి వందేళ్లుగా పంచుతోం. జీసస్ ఏ విధంగా మనల్ని ప్రేమిస్తాడో, అదే విధంగా మనం ఇతరులను ప్రేమించాలి. బాలికలకు రెసిడెన్షియల్ స్కూల్స్ బంగారు భవిష్యత్ ఇవ్వాలని మనసారా కోరుతున్నా. మంచి సంస్కృతి, సంప్రదాయాలతో విద్యార్థులు సమాజంలో ఎదగా. కలలు సాకారం చేసుకునేందుకు నిరంతరం శ్రమించా. క్రీడలలో బ్యాడ్మింటన్ క్రీడ అంటే నాకు చాలా ఇష్టం. నాకు భారత మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శం. దేశ భవిష్యత్తుకు మీరు పునాదిలాంటి వారు. సమస్యలను అధిగమిస్తూ లక్ష్యాలను సాధించాలి. విద్యాలయాలు దేవాలయాలతో సమానం. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో మెసుగుతూ అభివృద్ధిలోకి రావాలి. మంచి ప్రవర్తనతో చిన్నారులు భవిష్యత్‌కు మార్గనిర్దేశం చేసుకోవాలని" చెప్పారు. కాగా, మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. ఈనెల 25న క్రిస్మస్ సందర్భంగా జరిగే వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొనున్నారు. ఆదివారం నుంచే వందేళ్ల పండగ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఇప్పటికే వివిధ ప్రాంతాల నుంచి చర్చికి పెద్దఎత్తున భక్తులు తరలివస్తున్నారు. ఈనెల 23న సోమవారం నాడు చర్చి ఆవరణలో ప్రత్యేక కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో జీసస్ జన్మ వృత్తాంతాన్ని తెలిపే నాటక ప్రదర్శనలు, ప్రత్యేక ప్రార్థనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## సంక్రాంతి నుంచి

# రేషన్ దరఖాస్తులు!

- ఆదాయ పరిమితి కొంత పెంపు?
- మార్గదర్శకాలు రూపొందిస్తున్న అధికారులు
- వచ్చే సమావేశంలో చర్చించనున్న క్యాబినెట్



**హైదరాబాద్:** అర్హులైన పేదలకు కొత్తగా రేషన్ కార్డులు అందించేందుకు సంక్రాంతి నుంచి దరఖాస్తుల స్వీకరణకు పౌరసరఫరాల శాఖ సిద్ధం అవుతోంది. ఇందుకోసం ఆదాయ పరిమితి, ఇతర అర్హతలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల్లో ఆదాయ పరిమితిని పరిశీలించారు. గతంలో ఉన్న మార్గదర్శకాల్లో మార్పుచేర్పులు చేయనున్నట్లు సమాచారం. ఆదాయ పరిమితి కొంత పెంచాలని అధికారులు ప్రతిపాదించనున్నట్లు తెలిసింది. వారంలోపే రాష్ట్ర క్యాబినెట్ భేటీ కానున్నట్లు సమాచారం. ఈలోగానే తాజా మార్గదర్శకాలను ఖరారుచేసి సమర్పించనున్నారు. పౌరసరఫరాల శాఖ ప్రతిపాదనలపై మంత్రిమండలి చర్చించి తుది నిర్ణయం తీసుకోనుంది. పాత మార్గదర్శకాల్లో ఆదాయ పరిమితి.. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షలు, పట్టణాలు, నగరాల్లో రూ. 2 లక్షలుగా ఉంది. ఈ మొత్తాన్ని కొంత పెంచాలని భావిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఉన్న వార్షిక ఆదాయ పరిమితిని రూ. 10-20 వేల వరకు పెంచే ప్రతిపాదన ఉన్నట్లు తెలిసింది. భూమి విషయానికి వస్తే.. 3.5 ఎకరాల్లో పొలం, 7.5 ఎకరాల్లోపు మెట్ట భూమి అర్హతలుగా గతంలో ఉన్నాయి.

### 2.82 కోట్ల లబ్ధిదారులు.. లక్షల్లో అర్జీలు

రాష్ట్రంలో ఇప్పటికే 89.99 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో మొత్తం 2.82 కోట్ల మంది లబ్ధిదారులుగా ఉన్నారు. ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు వచ్చిన దరఖాస్తుల్లో ప్రతిపాదిత లబ్ధిదారుల సంఖ్య 26 లక్షలుగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం జనవరిలో నిర్వహించిన ప్రజాపాలనలో కొత్త రేషన్‌కార్డుల డిమాండ్‌పై అంచనా వేశారు. దాదాపు 10 లక్షల పైచిలుకు దరఖాస్తుల్లో ప్రతిపాదిత లబ్ధిదారుల సంఖ్య 32 లక్షలుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. 'వీరికీ ఇస్తే రాష్ట్రంలో రేషన్ లబ్ధిదారుల సంఖ్య 3.4 కోట్లు అవుతుంది. రాష్ట్ర జనాభా 3.80 కోట్లు' అని ఓ అధికారి తెలిపారు. క్యాబినెట్ సమావేశం తర్వాత కొత్త రేషన్‌కార్డుల దరఖాస్తుల స్వీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వనుంది. సంక్రాంతి పండక్కి అటూఇటుగా ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని పౌరసరఫరాల శాఖ వర్గాలు తెలిపాయి.



## సమాజానికి 'కాకా' సేవలు ఎనలేనివి

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్:** తెలుగు ప్రజలందరికీ కాకాగా సుపరిచితులైన జి. వెంకటస్వామి సమాజానికి అందించిన సేవలు ఎనలేనివని.. ఆయన కేంద్ర మంత్రి సహా అనేక పదవులను చేపట్టి వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తి అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. ఆదివారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని డా. బీఆర్ అంబేడ్కర్ కళాశాలలో నిర్వహించిన వెంకటస్వామి వర్ధంతి, పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. లాభాపేక్ష లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తూ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న అంబేడ్కర్ విద్యాసంస్థల కృషి అభినందనీయమన్నారు. ఏటా రూ. 50 లక్షల వితరణతో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తోందని.. నాణ్యమైన విద్య, బోధనపై ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుతోపాటు స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇచ్చేందుకూ కృషి చేస్తోందన్నారు. గత భారాస సర్కారు చేసిన అప్పులను చెల్లిస్తూనే.. విద్యావ్యవస్థ బలోపేతానికి చర్యలు చేపడుతోందన్నారు. తమ ప్రభుత్వం కొలువుదీరిన ఆరు నెలల్లోనే 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కార్మిక, సామాజిక, రాజకీయ రంగాలపైనా జి. వెంకటస్వామి చెరగని ముద్ర వేశారని కొనియాడారు. పేదల అభ్యున్నతిని కాంక్షించి పోరాటాలు చేసిన యోధుడిగా అభివర్ణించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు వెంకటస్వామి చేసిన పోరాటం కూడా మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, ఎంపీ వంశీ, ఎమ్మెల్యే, బీఆర్ అంబేడ్కర్ విద్యాసంస్థల ఛైర్మన్ వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, నాగరాజు, కరస్పాండెంట్ సరోజ వివేక్, మాజీమంత్రి శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కెరటం

తెలుగు దినపత్రిక

UDYAMA KERATAM TELUGU DAILY




## మండల ఇన్చార్జిగా జీలకర్ర శంకర్



**ఉద్యమ కెరటం, బెల్లంపల్లి :** ఎమ్మార్పీఎస్ బెల్లంపల్లి మండల ఇన్చార్జిగా జీలకర్ర శంకర్ మాదిగ నియామకమైన సంధర్భంగా ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని మాదిగ సీనియర్, యువజన నాయకుల ఆయనకు శాలువాతో సన్మానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నూతన కమిటీల ఏర్పాటు కోసం మాదిగలంతా కృషి చేయాలని కోరారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఎస్సీ వర్గీకరణ పోరాటంలో మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మచ్చ రాజేష్ , కాంపెల్లి సతీష్ ,భీమిని మండల ఇంచార్జ్ కాసిపేట కృష్ణ, బొల్లి వంశీ, రామగిరి మహేష్ కుమార్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పేరు పెట్టడంపై హర్షం



**ఉద్యమ కెరటం, ఉట్నూర్ :** హైదరాబాద్ లోని కోటి మహిళా విశ్వవిద్యాలయానికి వీరానారి చాకలి ఐలమ్మ పేరు పెట్టినందుకు ఆదివారం ఉట్నూర్ మండలం హస్నాపూర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు . ఈ సందర్భంగా వారు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎస్ కే జావిద్, మాజీ బ్లాక్ ప్రెసిడెంట్ మదన్ రావు, రజక సంఘం నాయకుడు నేదునూరి అశోక్, విలేజ్ ప్రెసిడెంట్ జావిద్, కైలాష్, రాందాస్, సాయికిరణ్, నుదునూరి ఉమా నాగనాథ్, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులకు వివాహిత బలి

**ఉద్యమ కెరటం, బెజ్జంకి:** బెజ్జంకి మండలం దేవక్కపల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ శ్రీకాంత్(32)కు 2020లో సుందరగిరి గ్రామానికి చెందిన అశ్వినితో(27) వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు. పెళ్లి సమయంలో అత్తమామలు ఘనంగా ఇచ్చి పెళ్లి జరిపించారు. కానీ అప్పటినుండి శ్రీకాంత్ ఎటువంటి పని చేయకుండా జులాయి గా తిరుగుతూ రోజువారి ఖర్చులకు అశ్విని ఇంటి నుంచి డబ్బులు తెమ్మని వేధించేవాడు. అట్టి వేధింపులు భరించలేక ఆదివారం ఉదయం దేవక్కపల్లిలోని తన ఇంట్లో అశ్విని షెడ్డు కు ఉరివేసుకొని చనిపోయినది. మృతురాలి బంధువులు మృతిపై అనుమానాలు వ్యక్తం చేయగా వారి దరఖాస్తులు స్వీకరించిన బెజ్జంకి పోలీసులు వరకట్న మరణం గా కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతురాలిని కరీంనగర్ సివిల్ హాస్పిటల్ కు తరలించారు. మృతురాలి తండ్రి చంద్రయ్య యొక్క ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఆస్పత్రి శుభ్రపరచాలని శిక్ష

**ఉద్యమ కెరటం, మందమర్రి :** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం మత్తులో వాహనాలు నడిపినందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 11 మంది ద్విచక్ర వాహనదారులను శనివారం న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా ఫస్ట్ అడిషనల్ మెజిస్ట్రేట్ ఉపనిషద్వానీ అపరాధం చేసిన వారికి మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మూడు రోజుల శుభ్రపరచాలనిశిక్ష విధించారు. అనంతరం పోలీసులు నిందితులచే ఆసుపత్రిలో పారిశుద్ధ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## కాకా వెంకటస్వామి ఆశయాల సాధనకు కృషి

### కాకా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాసర్ల యాదగిరి



**ఉద్యమ కెరటం, బెల్లంపల్లి :** దివంగత మాజీ మంత్రి గడ్డం కాక వెంకటస్వామి 10 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం కాకా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాసర్ల యాదగిరి ఆధ్వర్యంలో బెల్లంపల్లి అంబేద్కర్ చౌరస్తాలో నిరుపేదలకు అన్నం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో నిరుపేదలకు 75 వేల ఇండ్లను వేయించి గుడిసెల వెంకటస్వామిగా కాక పేరు తెచ్చుకున్నారన్నారు. సింగరేణి కార్మికులకు పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చిన ఘనత కాక వెంకటస్వామి కే దక్కుతుందని అన్నారు. కాకా వెంకటస్వామి ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బని రాజనర్సు తోపాటు పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గడ్డం వెంకటస్వామి

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య



**ఉద్యమ కెరటం, బెల్లంపల్లి :** బలహీన వర్గాల ఆశాజ్యోతి గా కాకా వెంకటస్వామి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, మున్సిపల్ అధ్యక్షురాలు జక్కుల శ్వేత అన్నారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కురువృద్ధులు, కేంద్ర మాజీ మంత్రి దివంగత గడ్డం వెంకటస్వామి (కాక) 10 వ వర్ధంతి సందర్భంగా కాకా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాకా వర్ధంతి సందర్భంగా పేద ప్రజలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జాతీయ నాయకుడిగా ఎదిగిన తెలంగాణ ప్రాంత ఆణిముత్యమని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన కాకా వెంకటస్వామి జయంతి వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రకటించడం సంతోషకరమన్నారు. కాకా ఆశయాలను తెలంగాణ ప్రాంతంలోని కాంగ్రెస్ నాయకులు, దళిత సంఘాల నాయకులు ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, టిపిసిసి సభ్యులు చిలుముల శంకర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మల్లారపు చినరాజం, యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు సన్నీ బాబు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్, కౌన్సిలర్లు గెల్లి రాజలింగు, బొడ్డు నారాయణ, గుజ్జ రవి తోపాటు కాంగ్రెస్ అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్వి మండల ఉపాధ్యక్షులుగా ముస్పిక్ అలీ

**ఉద్యమ కెరటం, తాండూర్ :** బిఆర్ఎస్వి తాండూర్ మండల ఉపాధ్యక్షుడుగా మీర్ ముస్ఫిక్ అలీ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన నియమకానికి సహకరించిన మాజీ శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య , టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్, తాండూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుబ్బ దత్తుమూర్తి, బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు శ్రీకాంత్ దొంగ్రి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం రోజున నియామక పత్రాన్ని పార్టీ, సంఘ నాయకులు ఆయనను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దత్తు దొర, పెరక రాజన్న,ఎలక రామచందర్, ఉప్పుట్ల సంతోష్, బండి సత్యనారాయణ, గాజుల రమేష్ , సారయ్య, ముహ,లతీఫ్, షారుక్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాక వెంకటస్వామి వర్ధంతి

**ఉద్యమ కెరటం, మందమర్రి :** మందమర్రి పట్టణంలో కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఆదివారం కాకా వెంకటస్వామి 10వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ దివంగత మాజీ కేంద్రమంత్రి కాకా వెంకటస్వామి ఎమర్జెన్సీ సమయంలో పార్టీ ఆఫీసు లేకుంటే తన ఇంటిని పార్టీ కార్యాలయంగా మార్చారని అన్నారు . సింగరేణి సంస్థ నష్టాల్లో ఉన్నప్పుడు సంస్థను ఆదుకున్నారన్నారు. ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్తుకు సుదర్శన్ మాట్లాడుతూ సింగరేణి రిటైర్డ్ కార్మికుల ఇబ్బందులు గమనించి వారికి పెన్షన్ ని ఇప్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లూరి లక్ష్మణ్ , నెరువట్ల శ్రీనివాస్, గడ్డం రజిని , ఎర్ర రాజు, పాషా , రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సారు.. సమస్య పరిష్కరించండి

**ప్రమాదాలు జరుగుతూనే పట్టించు కుంటారా!**

**ఉద్యమ కెరటం, తాండూర్ :** తాండూర్ మండలం చౌటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆరవ వార్డు లింగదరి గూడెం గ్రామంలో పలువురు వ్యక్తులు రోడ్డుకు దగ్గరగా కట్టెలు, బండలు ఉంచడంతో ట్రాక్టర్లు,వాహనాలు వచ్చి పోయేటప్పుడు ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. కట్టెలు, బండలు రోడ్డుకు దగ్గరగా పెట్టిన విషయం పంచాయతీ కార్యదర్శి కి తెలిపిన స్పందించడం లేదని వాహన చోదకులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు గుండా ప్రతిరోజు లింగదరి గూడెం గ్రామ ప్రజలతో పాటు, పోచంపల్లి గ్రామ ప్రజలు, వాహనాల రాకపోకలు కొనసాగుతూ ఉంటాయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి లింగదరిగూడెం గ్రామంలో రోడ్డుకు దగ్గరగా ఉన్న కట్టెలు,బండలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉద్యమ కెరటం
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
ఆదివారం
22 డిసెంబర్ 2024




# అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలి

## అంబేద్కర్ గౌతమ్ బుద్ధ యూత్ సభ్యుల డిమాండ్

**ఉద్యమ కెరటం, నర్సాపూర్ జి :** కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ పై చేసిన అవమానకర వ్యాఖ్యలకు వ్యతిరేకంగా చాక్ పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ గౌతమ్ బుద్ధ యూత్ సభ్యులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా అడ్డిగ పెంటన్న, అడ్డిగ సాయన్న మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ గురించి అమిత్ షా హేళనగా మాట్లాడడం శోచనీయమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి పదవి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పించిన బిక్ష అని తెలిపారు. కేంద్రమంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. అంతక ముందు సామాజిక కార్యకర్త సయ్యద్ కలీం మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖ మంత్రిగా ఉండి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం శోచనీయమని అన్నారు .భారత రాజ్యాంగం ద్వారా ఎందరో బడుగు బలహీన వర్గాలతో పాటు పీడిత వర్గాలు ఈ దేశం లో స్వేచ్ఛగా జీవిస్తున్నరన్నారు. కేంద్రమంత్రి ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే కేంద్ర కేబినెట్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డంకిగా గంగన్న, సతీష్ , రవి , మచేందర్ , లాయఖ్ , ఖాజా , ఇమ్రాన్ , ఫిర్దోస్ , సద్దాం , అంబేద్కర్ గౌతమ్ బుద్ధ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆటలతో శారీరక, మానసిక ఉల్లాసం



## బెల్లంపల్లి ఎసిపి రవికుమార్

**ఉద్యమ కెరటం, బెల్లంపల్లి :** ఆటలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ అన్నారు. ఆదివారం బెల్లంపల్లి ఏఎంసి గ్రౌండ్ లో సర్కిల్ వారీగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో బెల్లంపల్లి రూరల్, బెల్లంపల్లి పట్టణం, మందమర్రి , తాండూర్ పోలీసులు పాల్గొనగా తాండూర్, బెల్లంపల్లి రూరల్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో తాండూర్ విజయం సాధించింది. టోర్నీలో విజేతగా నిలిచిన తాండూర్ పోలీసులకు అవార్డులు అందించారు.

# ముగిసిన దేవుని చెరువు జాతర

**ఉద్యమ కెరటం, నర్సాపూర్ జి :** దేవుని చెరువు జాతర అట్టహాసంగా ఆదివారం ముగిసింది. భక్తులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు పోటెత్తారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కల్గకుండా సౌకర్యాలు కల్పించిన నర్సాపూర్ జి గ్రామ యువకులు నరేందర్, దర్శనం , రాజు తదితరులకు గ్రామస్తులు అభినందించారు.



# సీఆర్టీల సమస్యలు సిఎం దృష్టికి తీసుకువెళ్తా

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణ



**ఉద్యమ కెరటం, ఉట్నూర్ :** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్టీ ల సమస్యలు సీఎం , జిల్లా ఇన్చార్జ్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణ అన్నారు. ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ఎదుట గత వారం రోజులుగా సిఆర్టి లు చేపడుతున్న సమ్మె దీక్ష శిబిరానికి ఆదివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణ మాట్లాడుతూ సీఆర్టీలకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నారని, త్వరలోనే సీఆర్టీల సమస్యలు తీరుతాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఎవరికి అన్యాయం జరగదని తెలిపారు. ఆమె వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పై పోరాటాలు చేసేది సిపిఎం పార్టీయే

## సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి




**ఉద్యమ కెరటం, మంచిర్యాల :** ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల కోసం పోరాటాలు చేసేది సిపిఎం పార్టీయేనని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. ఆదివారం మంచిర్యాల పట్టణంలోని చార్వాక హాల్ లో సిపిఎం 4వ రాష్ట్ర మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి25 నుండి28 వరకు సంగారెడ్డి పట్టణంలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయన్నారు. ఈ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ హాజరు కానున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ప్రజా సమస్యలు తీరట్లేదని, నిరుద్యోగంతో యువత కొట్టుమిట్టాడుతున్నారని , కూలీలు అసంఘటిత కార్మికుల బతుకులు దయానియంగా ఉన్నయన్నారు. ఆదివాసులకు పోడు భూముల పట్టాలు ఇవ్వలేదని , చెన్నూరులో ఇల్లు లేని నిరుపేదలకు గుడిసెలు వేయించిన వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వలేదన్నారు. ప్రజా సమస్యల పోరులో సిపిఎం ముందంజలో ఉంటుందని వారికోసం పోరాటాలో భాగంగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహాసభకు రైతులు , బలహీన, బడుగు వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గోమాస ప్రకాష్, దుంపల రంజిత్ కుమార్, కే ప్రేమ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు దాసరి రాజేశ్వరి, అరిగెల మహేష్, మోహన్, పాలరాయి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని అమ్మి మోసం చేసిన మాజీ ఎమ్మెల్యే..!

## తనకు అమ్మిన భూమిని పేదలకు పంచండి

## కాకా విగ్రహానికి ఆరిజిన్ డైరీ డైరెక్టర్ వినతి



**ఉద్యమ కెరటం, బెల్లంపల్లి :** బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో ఆరిజిన్ డైరీ ఏర్పాటు కోసం మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తనకు అమ్మిన లావాని పట్టా భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంపిణీ చేయాలని కోరుతూ ఆదివారం ఏఎంసి వద్ద గల కాకా వెంకటస్వామి విగ్రహానికి ఆరిజిన్ డైరీ డైరెక్టర్ కందిమల్ల ఆదినారాయణ వినతి పత్రం అందజేశారు. రైతులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఆరిజిన్ డైరీ ని ఏర్పాటు చేయగా బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తనను నమ్మించి ప్రభుత్వ భూమిని తనకు అమ్మాడని, రిజిస్ట్రేషన్ చేపిస్తానని నమ్మించి మోసం చేశాడని వినతి పత్రంలో ఆరోపించారు. ఈ భూమిని పేదలకు పంచాలని రెండు సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాన్ని చేస్తున్నానని పేర్కొన్నారు. తనకు దుర్గం చినయ్య అమ్మిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని వెంటనే పేదలకు పంచాలని కాకా వారసులైన బెల్లంపల్లి, చెన్నూర్ ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డం వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లకు మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని వేడుకుంటున్నట్లు వినతి పత్రంలో ఆయన పేర్కొన్నారు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY









## హాట్ ఫోజులతో పూనం బజ్వా

కొత్త అందాల రాకతో కొందరు ముద్దుగుమ్మలు ఆఫర్లు కోల్పోతున్నారు. ఇలాంటి వారికి సోషల్ మీడియా మంచి ఫ్లాట్‌ఫాంలా మారింది. చేతిలో అవకాశాలు లేకపోవడంతో వీరంతా ఇన్‌స్టాగ్రామ్‌లో హాట్ హాట్ ఫోటో షూట్‌లతో సెగలు పుట్టిస్తు న్నారు. ఇలాంటి కోవలోకే పూనం బజ్వా. దాదాపు 20 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉంటున్నా నేటికీ స్టార్‌డమ్‌ను పొందలే కపోయారు పూనం. విశాఖపట్నంలోని ఓ పంజాబీ కుటుంబంలో 5 ఏప్రిల్ 1985 లో జన్మించారు ఈ అందాల భామ. 2005లో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన పూనం.. కింగ్ నాగార్జున హీరోగా తెరకెక్కిన బాస్‌లోనూ ఛాన్స్ అందుకున్నారు. కానీ ఈ సినిమా ఆశించిన విజయం దక్కించుకోకపోవడంతో ఆమె కెరీర్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. తర్వాత వేదుక, పరుగు సినిమాలలో నటించినా పెద్దగా గుర్తింపు రాలేదు. ఏకంగా 10 ఏళ్ల తర్వాత గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ తన తండ్రి ఎన్టీఆర్ బయోపిక్‌ను రెండు భాగాలుగా తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో ఎన్టీఆర్ పెద్ద కుమార్తె గారపాటి లోకేశ్వరిగా నటించారు పూనమ్ బజ్వా. తమిళ్, కన్నడ , మలయాళ పరిశ్రమలలో నిలదొక్కుకునేం దుకు ప్రయత్నించి కొంత వరకు సక్సెస్ అయ్యింది. అందం, అభినయం అన్ని ఉండి కూడా పూనమ్ బజ్వాకు అదృష్టం లేక ఇలా మిగిలిపోవాల్సి వచ్చిందని ఆమె అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తుంటారు. అయితే సోషల్ మీడియాలో నిత్యం టచ్‌లో ఉండే పూనం బజ్వా.. హాట్ హాట్ ఫోటో షూట్‌లతో రెచ్చగొడుతుంటారు. తాజాగా గ్రీన్ కలర్ డ్రెస్‌లో మెడలో నెక్లెస్ వేసుకుని ఎద అందాలను ఆరబోస్తూ చేసిన ఫోటో షూట్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతోంది.



## నవ్వాను, ఏడ్చాను.. ఎన్నో కలలు కన్నా..

2024 ఎన్నో జ్ఞాపకాలను అందించింది. ఇలాంటి మెమొరీస్‌ను పంచుకున్నారు యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే. ఈ ఏడాది తెలుగు చిత్ర పరిశ్రమలో భాగ్యశ్రీ బోర్సే అడుగుపెట్టారు. మాస్ మహారాజా రవితేజ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమాలో ఆమెకు హీరోయిన్‌గా అవకాశం దక్కింది. మంచి హైట్, వైట్ స్కిన్ టోన్ , హాట్ లుక్స్ ఉండటం భాగ్యశ్రీకి కలిసొచ్చే అంశం. మిస్టర్ బచ్చన్‌లో ఆమె అందాలను అద్భుతంగా చూపించి సినిమాకు హైప్ తీసుకొచ్చారు. భాగ్యశ్రీ నడుము, నాభి అందాలతో భాగ్యశ్రీ కుర్రాళ్లకు నిద్రలేని రాత్రుల ను మిగిల్చింది. తాజాగా 2024కు ఎండ్ కాడ్ పడనున్న దశలో భాగ్యశ్రీ తన ఇన్‌స్టాలో ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. 2024కి ఇంత త్వరగా ఎండ్ కార్డ్ పడుతుందంటే నమ్మలేకపోతున్నా .. కొత్త ప్రారంభంతో కొత్త ఏడాది మన ముందుకు రాబోతోందని ఆమె పేర్కొన్నారు. నేను నవ్వాను, ఏడ్చాను, ఎన్నో కలలు కన్నాను.. కష్టాలు చూశాను కానీ నేను చెప్పేది ఒక్కటే.. మీ అందరికీ నేను కృతజ్ఞురాలిని అంటూ భాగ్యశ్రీ పేర్కొన్నారు.



## టెంప్టింగ్ లుక్స్‌తో అదరగొడుతున్న మాళవిక..

మాళవిక మోహనన్ ఈ భామ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు..'పెట్టం పోలె' అనే మలయాళీ చిత్రం తో 2013లో హీరోయిన్ గా ఈ భామ ఎంట్రీ ఇచ్చింది. మాళవిక సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన పేట చిత్రంలో ముఖ్య పాత్ర లో నటించింది. ఇటీవల మాళవిక తరచుగా ఇంస్టాగ్రామ్ లో బోల్డ్ ఫోటోస్ షేర్ చేస్తూ రచ్చ చేస్తుంది ఇటీవల సోషల్ మీడియాలో మాళవిక చేస్తున్న ఫోటోషూట్స్ కు కుర్రాళ్లు ఫిదా అవుతున్నారు. దీనితో సోషల్ మీడియా లో మాళవిక మోహనన్ కు బాగా క్రేజ్ పెరిగింది..మాళవిక మోహనన్ పర్సనల్ వ్యవహారాలతో కూడా నిత్యం వార్తల్లో నిలుస్తోంది. కొన్నేళ్ల క్రితం మాళవిక బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్ తో ప్రేమలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. కానీ ఆ తర్వాత విక్కీ కౌశల్..కత్రినా ప్రేమ లో పడ్డాడు. 2021 లో కత్రినా, విక్కీ కౌశల్ వివాహం కూడా చేసుకున్నారు. అయితే సోషల్ మీడియా లో మాళవిక సృష్టిస్తున్న అందాల అలజడి అంతా ఇంతా కాదు. తాజాగా మాళవిక షేర్ చేసిన ఫోటోస్ కుర్రాళ్ళకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. తెల్ల చీరలో తడి అందాలు చూపిస్తూ మాళవిక మత్తుగా ఇస్తున్న ఫోజులు అలజడి సృష్టించే విధంగా ఉన్నాయి.మాళవిక స్కిన్ టోన్ కి యువత పిచ్చెక్కిపోతున్నారు. నాభి నడుము అందాలు చూపిస్తూ మాళవిక రెచ్చగొడుతుంది.ప్రస్తుతం ఈ భామ తెలుగు మరియు తమిళ్ చిత్రాల తో బాగా బిజీ గా వుంది.సౌత్ ఇండస్ట్రీ లో ఈ భామ బాగా క్రేజ్ సంపాదించుకుంది.మాళవిక మోహన్ ప్రస్తుతం ప్రభాస్ సరసన మారుతి దర్శకత్వం లో రాజా డీలక్స్ అనే చిత్రం లో నటిస్తున్న విషయం తెలిసిందే.ప్రభాస్ తో నటిస్తున్న ఈ సినిమా కనుక హిట్ అయితే ఈ భామకు ఓ రేంజ్ లో క్రేజ్ లభిస్తుంది. ప్రస్తుతం ప్రభాస్ ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
ఆదివారం
22 డిసెంబర్ 2024




# విండీస్‌పై భారత్ ఘన విజయం

## మూడు టీ20ల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకున్న భారత్ మహిళల జట్టు

**వడోదర:** వెస్టిండీస్‌తో మూడు టీ20ల సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకొని జోరుమీదున్న భారత్ మహిళల జట్టు దూసుకుపోతోంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా వడోదరలో జరిగిన తొలి మ్యాచ్‌లో ఘన విజయం సాధించింది. 211 పరుగుల తేడాతో విండీస్ జట్టును చిత్తు చిత్తుగా ఓడించింది. 315 పరుగుల లక్ష్యంతో బ్యాంటింగ్‌కు దిగిన ప్రత్యర్థి జట్టు కేవలం 26.2 ఓవర్లలో 103 పరుగులకే ఆలౌటైంది. ఫ్లెచర్ (24బి) టాప్ స్కోరర్. ఓపెనర్లు మాథ్యూస్ (0), జోసెఫ్ (0) డకౌట్‌గా వెనుదిరిగారు. భారత్ బౌలర్లలో రేణుక ఠాకూర్ సింగ్ 5 వికెట్లు పడగొట్టి విండీస్ జట్టును దెబ్బతీసింది. ప్రియా మిశ్రా 2, సాధు ఒక వికెట్ తీశారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన టీమ్‌ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 314 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లు స్మృతి మంధాన (90బీ 102 బంతుల్లో 13ఐ4), ప్రతీకా రావెల్ (40బీ 69 బంతుల్లో 4ఐ4) తొలి వికెట్‌కు 110 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. వరుస బౌండరీలతో విండీస్ జట్టును బెంబేలెత్తించారు. భీకరంగా మారిన ఈ జోడీని మాథ్యూస్ విడగొట్టింది. ఆమె బౌలింగ్‌లో ప్రతీకా కాట్ అండ్ బౌల్డ్‌గా వెనుదిరిగింది. తొలి డౌన్‌లో వచ్చిన హర్లీన్ డియోల్ (44)తో కలిసి స్మృతి ఇన్నింగ్స్‌ను కొనసాగించింది. అయితే, జట్టు స్కోరు 160 పరుగుల వద్ద జేమ్స్ బౌలింగ్ స్మృతి ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్‌కు చేరింది. అనంతరం హర్మన్ ప్రీత్ కౌర్ (34), రిచా ఘోష్ (26), రోడ్రిగ్స్ (31), దీప్తి శర్మ (14బి) దూకుడుగా ఆడటంతో భారత్ భారీ స్కోరు చేసింది. విండీస్ బౌలర్లలో జేమ్స్ 5 వికెట్లు పడగొట్టగా కెప్టెన్ మాథ్యూస్ 2, డాటిన్ ఒక వికెట్ తీశారు.





## విరాట్ కోహ్లీపై మరోమారు ఆసీస్ మీడియా అక్కసు

తన పిల్లల ఫొటోలను తీయొద్దని విమానాశ్రయంలో ఓ మహిళా విలేకరిని కోరిన విరాట్ కోహ్లీపై ఆసీస్ మీడియా అక్కసు వెళ్లగక్కుతోంది. నాలుగో టెస్టు కోసం కోహ్లీ మెల్‌బోర్న్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తీవ్ర పదజాలంతో కోహ్లీపై ఆస్ట్రేలియాకు చెందిన మీడియా హెడ్‌లైన్‌లు పెడుతోంది. మరోవైపు మెల్‌బోర్న్ టెస్టు కోసం విరాట్ కోహ్లీ సన్నద్ధమవుతున్నాడు. నైన్ స్పోర్ట్స్ రిపోర్టర్ టోనీ జోన్స్ స్పందిస్తూ 'విరాట్ కోహ్లీ మీ ధోరణి సరిగ్గా లేదు. అలా ప్రవర్తించడం సరికాదు. సదరు మహిళా జర్నలిస్ట్ ఒక కెమెరామెన్‌తో ఉన్నారు. రోజూ నిర్వర్తించే బాధ్యతల్లో భాగంగా ఎయిర్‌పోర్ట్‌లో ఉన్నారు. అక్కడికి రాజకీయ నాయకులు, క్రీడాకారులు ఎవరైనా సరే గుర్తింపు కలిగిన వారు వస్తుంటారు. మీరు అక్కడికి రావడంతో కెమెరాలు అటువైపు మళ్లాయి. అవును మీరు బ్యాటింగ్ సూపర్ స్టార్. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు కలిగిన క్రికెటర్. ఛానల్ 7కి చెందిన రిపోర్టర్, ఇద్దరు కెమెరామెన్లు వెళ్లారు. కానీ, అతడు మాత్రం ఇలా ప్రవర్తించాడు. చాలా క్లిష్టమైన వ్యక్తి విరాట్" అని వ్యాఖ్యానించాడు. విరాట్ కోహ్లీపై అక్కసు వెళ్లగక్కడం ఆసీస్ మీడియాకు కొత్తేం కాదు. బోర్డర్ - గావస్కర్ (%ాఖూ జం ×చీణ%) ట్రోఫీ ప్రారంభానికి ముందే విరాట్‌ను తక్కువ చేస్తూ అక్కడ కథనాలూ వచ్చాయి. ఓ వైపు సూపర్ స్టార్ అంటూనే వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ ఉంటుంది. మెల్‌బోర్న్‌లో విరాట్‌కు మంచి రికార్డు ఉంది. అయితే, ప్రస్తుత సిరీస్‌లో సెంచరీ మినహా పెద్దగా రాణించిన దాఖలాలు లేవు. ఒకవేళ మెల్‌బోర్న్‌లో కోహ్లీ నుంచి భారీ ఇన్నింగ్స్ వస్తే ఆస్ట్రేలియా జట్టుకు కష్టాలు తప్పవు. ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన జట్టు సిరీస్‌ను కోల్పోయే అవకాశం లేకుండా ఉండటంతోపాటు ఆధిక్యంలోకి దూసుకెళ్తుంది. విరాట్ ఇక్కడ మూడు మ్యాచుల్లోనే 52.66 సగటుతో 316 పరుగులు చేసి అదరగొట్టాడు. ఇందులో ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.



## 'ఫాలో ఆన్' ఆలోచనే లేదు.. నాటౌట్‌గా ఉండాలనే ఆడా : ఆకాశ్ దీప్

డెస్క్: 'పోరాడితే ఆ దేవుడు కూడా సాయపడతాడు' ఇది నిజమని ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత జట్టు విషయంలో తేలింది. 'ఫాలో ఆన్' గండం నుంచి కష్టపడి బయటపడిన టీమ్‌ఇండియాకు వరుణుడు అండగా నిలిచాడు. గబ్బా టెస్టులో చివరి రోజు వేగంగా ఆడి భారత్‌ను ఇరుకున పెడదామని భావించిన ఆసీస్‌కు నిరాశే మిగిలింది. వర్షం రాకతో మ్యాచ్ చివరి రోజు రెండు సెషన్ల ఆటసాగలేదు. అయితే, అంతకుముందు భారత్‌ను ఫాలో ఆన్ నుంచి టెయిలెండర్లు ఆకాశ్ దీప్, బుమ్రా గట్టెక్కించారు. మరీ ముఖ్యంగా ఆకాశ్ దీప్ సిక్స్, ఫోర్లతో దూకుడుగా ఆడాడు. బుమ్రాతో కలిసి చివరి వికెట్‌కు 47 పరుగులు జోడించాడు. ఇందులో 31 పరుగులు ఆకాశ్ దీప్‌వే. మెల్‌బోర్న్ వేదికగా గురువారం నుంచి నాలుగో టెస్టు ప్రారంభం కానుంది. ఈ క్రమంలో ఆకాశ్ దీప్ గబ్బా పోరాటం గురించి ఆసక్తికర విశేషాలను వెల్లడించాడు. "మేం లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగాం. కనీసం 30 పరుగుల భాగస్వామ్యం అందించాలని భావించాం. నా మైండ్‌సెట్ కూడా అలానే ఉంది. అప్పుడు ఫాలో ఆన్ గురించి ఆలోచించలేదు. నాటౌట్‌గా మాత్రమే ఉండాలని అనుకున్నా. దేవుడి దయతో ఫాలో ఆన్ గండం నుంచి బయటపడ్డాం. ఆ పరిస్థితుల నుంచి మ్యాచ్‌ను కాపాడుకోవడంతో జట్టులో జోష్ వచ్చింది. మా డ్రెస్సింగ్ రూమ్ కూడా సంతోషపడింది. ప్రతి ఒక్కరూ ఊపిరి పీల్చుకున్నారు. ఆస్ట్రేలియాలో ఆడటం నాకు ఇదే మొదటిసారి. బుమ్రా భాయ్ ధైర్యం నింపాడు. 'మరీ ఎక్కువగా ఆలోచించొద్దు. ఆటపైనే దృష్టిపెట్టు. భారత్‌లో ఎలా ఆడతావో.. అలానే ఇక్కడా నీ కర్తవ్యం నిర్వర్తించు' అని బుమ్రా చెప్పాడు" అని ఆకాశ్ వ్యాఖ్యానించాడు. మెల్‌బోర్న్ టెస్టు కోసం భారత జట్టు తీవ్రంగా సాధన చేస్తోంది. ఈ క్రమంలో కెప్టెన్ రోహిత్ శర్మ గాయపడినట్లు వార్తలు వచ్చాయి. వాటిపై ఆకాశ్ దీప్ స్పందించాడు. "క్రికెట్‌లో గాయాలు సాధారణమే. కానీ, రోహిత్ విషయంలో ఇదేమీ సమస్య కాదు. అంతా బాగుంది. తప్పకుండా అతడి ఆటను మెల్‌బోర్న్ టెస్టులో చూస్తాం. ఇందులో అభిమానులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదు"అని వెల్లడించాడు.




## అండర్ 19 ఆసియా మహిళల టీ20 చాంపియన్‌గా భారత్

మహిళల అండర్-19 ఆసియాకప్ టోర్నీలో యువ భారత్ అదరగొట్టింది. టోర్నీలో అపజయమెరుగని నిక్కీ ప్రసాద్ సారథ్యంలోని భారత జట్టు కౌలాలంపూర్‌లో జరిగిన ఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను మట్టికరిపించింది. దీంతో ఆసియా క్రికెట్ కౌన్సిల్ తొలిసారిగా నిర్వహిస్తున్న టోర్నీని టీమ్‌ఇండియా సొంతం చేసుకున్నది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 117 పరుగులకు పరిమితమయింది. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేకపోయిన బంగ్లా జట్టు 76 రన్స్‌కే ఆలౌట్ అయింది. దీంతో 41 రన్స్‌తో విజయం సాధించిన యువ భారత్ టోర్నీని విజేతగా నిలిచింది. టాస్ గెలిచిన బంగ్లాదేశ్.. భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. అయితే బ్యాటర్లు విఫలమవడంతో 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 117 రన్స్‌కే పరిమితమైంది. అయితే కష్టాల్లో ఉన్న జట్టును తెలంగాణ యువ కెరటం గొంగడి త్రిష మరోసారి ఆదుకుంది. 5 ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో 41 బాల్స్‌లోనే 52 రన్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. మరో బ్యాటర్ మైథిలి వినోద్ 12 బాల్స్‌లోనే 17 పరుగులు రాబట్టింది. ఇక చేజింగ్‌కు దిగిన బంగ్లా బ్యాటర్లు భారత బౌలర్లను ఎదుర్కోలేకపోయారు. దీంతో 18.3 ఓవర్లలో 76 రన్స్‌కే ఆలౌట్ అయ్యారు. ఆయుశి శుక్లా 3 వికెట్లు తీయగా, పరుణికా సిసోడియా 2 వికెట్లు పడగొట్టింది.



## ఇప్పటికీ ఆ స్థానంలో రోహిత్ అత్యంత ప్రమాదకారి: రవిశాస్త్రి

ఆస్ట్రేలియా పర్యటనలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ దారుణ ప్రదర్శన చేస్తున్నాడు. వ్యక్తిగత కారణాలతో తొలి టెస్టుకు దూరమైన అతడు.. గత రెండు టెస్టుల్లో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఓపెనర్‌గా కేఎల్ రాహుల్ సక్సెస్ కావడంతో రోహిత్ మిడిలార్డర్‌కు పరిమితమయ్యాడు. కానీ, పరుగులు పెద్దగా చేయలేకపోతున్నాడు. దీంతో అతడు మళ్లీ ఓపెనర్‌గా రావాలని పలువురు మాజీలు సూచించారు. కానీ, భారత మాజీ క్రికెటర్ రవిశాస్త్రి మాత్రం ఆరో స్థానంలో రోహిత్ ఆడాలంటున్నాడు. ఐసీసీ రివ్యూస్‌లో భాగంగా రవిశాస్త్రి పలు విషయాలపై విశ్లేషించాడు. గబ్బా టెస్టులో ఫాలో ఆన్ గండం నుంచి గట్టెక్కిన తర్వాత భారత ఆటగాళ్లు సంబరాలు చేసుకోవడంపై రవిశాస్త్రి మద్దతుగా నిలిచాడు. "రోహిత్ ఓపెనర్‌గా రావాలని అనుకుంటే దానికేం ఇబ్బంది లేదు. గత మ్యాచ్‌లోనే ఇన్నింగ్స్‌ను ప్రారంభించాలని నేను అడిగా. అయితే, రాహుల్ ఆడిన తీరుతో నా అభిప్రాయం కాస్త మారింది. ఆ ప్లేస్‌లో కేఎల్ ఆటను ఆస్వాదిస్తున్నాడు. అతడి టెక్నిక్ కూడా ఎలాంటి తప్పిదం లేకుండా ఉంది. ఎలాంటి బంతిని వదిలేయాలి. ఏ బంతిని ఆడాలనే విషయంపై పూర్తి అవగాహనతో ఉన్నాడు. ప్రస్తుత క్రికెట్ ప్రపంచంలో కవర్‌డ్రైవ్స్‌ను ఆత్మవిశ్వాసంతో బాదేస్తున్నాడు. కాన్ఫిడెన్స్ స్థాయి అమోఘం. ఇక రోహిత్ శర్మ ఓపెనర్‌గా రావాలని అనుకోవడంలో తప్పేంలేదు. కానీ, హిట్‌మ్యాన్ వ్యూహాలను కాస్త మార్చుకుంటే మాత్రం ఆరో స్థానంలో అత్యంత డేంజరస్ బ్యాటర్ అవుతాడు. గతంలోనూ రోహిత్‌కు అక్కడి ఆడిన అనుభవం ఉంది. మిడిలార్డర్‌లో రోహిత్ బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు మైండ్‌సెట్ కూడా మారాలి. అప్పుడు రెడ్‌బాల్ క్రికెట్ ఆడటం లేదని భావించాలి. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మాదిరిగా ఎటాకింగ్ చేయాలి. ఏం జరిగినా ఆందోళన పడనక్కర్లేదు. నా దృష్టిలో అదే సరైన ప్రణాళిక. ఫామ్‌ను అందిపుచ్చుకోవడానికి మార్గమిదే. తొలి 15 నిమిషాలు క్రీజ్‌లో కుదురుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. కానీ, రోహిత్ మాత్రం తొలి బంతి నుంచే దూకుడు ప్రదర్శించాలి. ప్రపంచంలోనే ఆరో స్థానంలో వచ్చే అత్యుత్తమ బ్యాటర్లు ఎక్కువగా ఎటాకింగ్ గేమ్ ఆడతారు. అప్పటికే ఐదారు వికెట్లు పడినప్పుడు పరిస్థితులకు తగ్గట్టుగా నెమ్మదించాలని అనుకుంటారు. రోహిత్ మాత్రం దూకుడుగా ఆడితే పరిస్థితి మారే అవకాశం ఉంటుంది" అని రవిశాస్త్రి వెల్లడించాడు.